తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 25 జులై 2025
పేజీలు : 8

# దోమలతో జర జాగ్రత్త..!



- "దోమ" జీవితాన్నే మార్చేస్తుంది..!
- వర్షాకాలంలో అప్రమత్తత అవసరం

## వైరల్ ఫియర్

2లో

యువత మత్తు పదార్థాలకు

## బానిసకావొద్దు

చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి



**రామన్నపేట, జులై 24 (జనంసాక్షి):** యువత గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిస కావద్దని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బోగారం గ్రామంలో వివేకానంద సెంటర్లో రామన్నపేట సి ఐ వెంకటేశ్వర్లు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో చైన్స్ స్నాచింగ్, బెట్టింగ్ యాప్, మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో ప్రజలు పనుల నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు బంగారం, డబ్బులు భద్రపరచుకోవాలని, మొబైల్ ద్వారా ఫేక్ ఐడీలతో లింకులు వచ్చినట్టయితే ఎవరు కూడా ఓపెన్ చేయకూడదని, మొబైల్లో వచ్చే ఓటీపీలు ఎవరికి చెప్పొద్దని అవగాహన కల్పించారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో మెడలో ఉండే

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అవసరమైతే తప్ప బయటకు రాకూడదు
- అత్యవసరం అయితే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ బ్యూరో, జనంసాక్షి** జిల్లాలో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసర సమయంలో తప్ప బయటకు రాకూడదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్న కారణంగా పరిమిత వేగంతో నడపాలని, అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు

మిగతా 2లో



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

**భూదాన్ పోచంపల్లి, జూలై 24(జనంసాక్షి):** మండలంలోని పెద్దగూడెం గ్రామంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో పని జరుగుతున్న విధానం అడిగి తెలుసుకున్నారు. లక్ష రూపాయలు లబ్ధి పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లను త్వరగతగా పూర్తి చేసుకునే విధంగా లబ్ధిదారులు పనులు చేపట్టాలని సాధ్యమైనంత వరకు తక్కువ ఖర్చు చేసుకొని ఇండ్లను నిర్మించుకునే విధంగా ప్రభుత్వం కూడా సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఇటుక, ఇసుక, కంకర, సీకులు, సిమెంట్ సంబంధించి ప్రభుత్వం రూపొందించిన రేట్లకు అందిస్తున్నారని లబ్ధిదారుల వీటిని సద్విని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

**కోదాడ, జులై 23( జనం సాక్షి):** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆరెస్ పార్టీ నాయుకుడు మామిడి రామారావు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరయ్యారు.సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కోమరబండలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా జులై నేలలో జన్మించిన 12మంది చిన్నారులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేసి చెక్కుల్ని అందజేశారు.బీఆరెస్ పార్టీ నాయకులు మామిడి రామారావు తన సొంత డబ్బులతో చిన్నారులకు చెక్కులను అందజేసిన్నదుకు కేటీఆర్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. రానున్న రోజుల్లో కేటీఆర్ ముఖ్యమంత్రి కావడంతో ఖాయమన్నారు. ముందుగా కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు గ్రామస్తులకు కేక్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిబాబు, అలవాల వెంకట్, మేదర్ లలిత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దోమలతో జర జాగ్రత్త..!

**బోనకల్ , జులై 24 (జనంసాక్షి ):**
గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో అన్ని వర్గాలకు ఉపశమనం కలిగింది. పంటల సాగు పెరిగింది. వర్షం కురవడం ఓవైపు ఆనందాన్ని కలిగిస్తున్న మరోవైపు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరు కలుషితం కావడం, ఇల్లు పరిసరాలలో పారిశుధ్యం లోపించడం వలన దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులకు ముఖ్య కారణం అయ్యే అవకాశం ఉంది.
మారిన వాతావరణం, భారీ వర్షాలు, పారిశుధ్య లోపం వెరసి విష జ్వరాలు , సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఈ సీజన్లో ఉంటుంది. దోమల వల్లనే 90 శాతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, దోమలు ఈగలు వ్యాప్తి చెందకుండా నీటి నిల్వ ప్రదేశాలపై దృష్టి సారించాలని పలువురు పేర్కొంటున్నారు. మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాత్రి పూట కుట్టే దోమల వల్ల వ్యాప్తి చెందుతాయని, డెంగ్యూ వ్యాధి పగటిపూట కుట్టే దోమల వల్ల వ్యాప్తి చెందుతాయి. దోమల నివారణకు నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, మురికి గుంతలలో ఆయిల్ బంతులను వేయాలి . ప్రజలు దోమతెరలను వాడాలని దోమల నుంచి సురక్షితంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా దోమలు కుడుతుండడంతో చిన్నారులు, వృద్ధులకు విషజ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్న అనారోగ్యం వచ్చిన వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి చికిత్స పొందాలని తద్వారా కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. ఇంతకుముందు జ్వరమంటే తేలికగా తీసిపారేసే ప్రజలు డెంగ్యూ కారణంగా బెంబలెత్తిపోతున్నారు. దోమ సాధారణంగా ఎక్కడపడితే అక్కడ కనిపించే కీటకం. అది మనుషుల రక్తం తాగి బతుకుతుంది. అయితే అలా అది రక్తం పీల్చేప్పుడు మన శరీరంలోకి కొన్ని క్రిములను కూడా విడుదల చేస్తుంది. ఆ క్రిముల వల్ల ఎన్నో వ్యాధులు వస్తాయి. ప్రతి సంవత్సరం దాదాపు కొన్ని మిలియన్ల మంది ప్రజలు దోమల వల్ల కలిగే అనారోగ్యాలకు గురవుతున్నారు, దీని ఫలితంగా ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో డెంగ్యూ కారక దోమల నుండి డెంగ్యూ వ్యాధి విపరీతంగా వ్యాప్తి చెందుతుంది. ఈ వైరస్ ఏయిడిస్ ఈజిప్టి జాతి దోమద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమను టైగర్ దోమ అనికూడా అంటారు. ఈ దోమలు సాధారణంగా పగటి పూటనే కుడతాయి. ఈ దోమలు కుట్టిన తర్వాత 5 నుండి 8 రోజులలో వ్యాధి లక్షణాలు కన్పించును. వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి భయపడాల్సిన పనిలేదని వైద్యులు సూచిస్తున్నారు. అదేవిధంగా వర్షాకాలంలో వాతావరణ మార్పుల కారణంగా వైరల్ ఫీవర్స్ దాడి చేస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో జలుబు, జ్వరంతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్లు కనిపిస్తుంటాయని సరైన జాగ్రత్తలు పాటిస్తే వైరల్ ఫీవర్ రాకుండా ఉండగలమని చెబుతున్నారు. జలుబు, దగ్గు జ్వరంతో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతందని వైద్యులు చెబుతున్నారు. ఇటు పిల్లల తల్లిదండ్రులు సైతం పిల్లలకు వస్తున్న జ్వరాలతో ఆందోళన చెందుతున్నారు.
బోనకల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సిబ్బంది ,అంగన్వాడీలు, ఆశా లు , ఐకెపి సిబ్బంది తదితరులు టీమ్ గా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. నీటి నిల్వలు లేకుండా చూడడం, ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత గా గుర్తెరిగి ఎవరికివారు స్వయంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురు కోరుతున్నారు.
నీరు నిల్వను, పనికిరాని కూలర్లను, టైర్లు, పాత్రలు, డ్రమ్ములు, పూలకుండీలు ఇతరత్రా కనీస అవసరాలకు ఉంచుకొని పనికిరాని వాటిని తీసివేయాలి, ఇండ్లలోని, వెలుపల నీటి నిల్వలను పారబోయాలి. నీటి ట్యాంకునకు మూటలు ఉంచాలి. నీటి నిల్వలు గల వాటిని వారానికి ఒకసారి ఖాళీ చేయించుచూ వారంలో ఒక రోజు డ్రైడే విధానము తప్పక పాటించాలని జనంసాక్షి ప్రత్యేకంగా కోరుకుంటుంది.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని ఆయన ఆ ప్రకటనలో సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళకూడదని తెలిపారు. నదులు, నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని హెచ్చరించారు. జిల్లా పోలీసు శాఖ ( 24 / 7 )ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందిని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని ఎస్పీ ఆ ప్రకటనలో కోరారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసకావొద్దు

**చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి**

చైన్స్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్టు అయితే వెంటనే 100కు బెయిల్ చేయాలని, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని గాంజా వంటి మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకుంటే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని, గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడ్డా మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పలు అంశాలపై సూచనలు చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనె పరిష్కరించాలి

**యు ఎస్ పి సి డిమాండ్..**



**పెనుబల్లి, జులై 24(జనం సాక్షి)**
ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం పెనుబల్లి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) ఆధ్వర్యంలో తాసిల్దార్ ఎస్ వి నారాయణమూర్తికి మెమోరాండం అందించారు, విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జి ఓ నెం 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలనికోరారు, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి సంఘాల నాయకులు వివి రామారావు, వై శ్రీనివాస్, ఎం నాగేశ్వరరావు, జి వీరస్వామి, కొప్పుల శ్రీనివాసరావు, డి శ్రీని, ఎన్ హెచ్ ప్రసాద్, ఎస్ పుల్లారావు, కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కనగల్లు, జూలై 24 (జనంసాక్షి)**
ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన ధర్వేశిపురంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలం బంగారుగడ్డకు చెందిన ఎస్కే.యాసిన్ (70)దర్వేశి పురం ఎల్లమ్మ ఆలయం వద్ద కారా, మిఠాయి, చిలుకలు, అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారంమధ్యాహ్నం కుక్క అతని వెంబడి పడగా కుక్కను తరుముకుంటూ రోడ్డు మీదికి రావడంతో కనగల్ నుంచి ద్విచక్ర వాహనం పై నల్గొండ వైపు వెళ్తున్న బుద్ధారం గ్రామానికి చెందిన చిలుక అనిల్ యాసిన్ ను డి కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కొరకు 108 లో నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.

## ఇద్దరు మున్సిపల్ ఉద్యోగుల సస్పెన్షన్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
నల్లా బిల్లు వసూలుకు సంబంధిచిన రశీదు పుస్తకం మనీ వ్యాల్యూ నెంబర్ 267 మాయంకు సంబంధించి విధులలో అశ్రద్ధ వహించినందుకు గాను సూర్యాపేట మున్సిపాలిటీ నందు సీనియర్ అసిస్టెంట్ ను,ఇదే పుస్తకంలో నల్లా బిల్లులు వసూలు చేసిన నగదులో తప్పుడు లెక్క చేసి రూ.4400 తక్కువగా మున్సిపాలిటీలో జమ చేసినందుకు గాను రెగ్యులర్ వాటర్ సప్లయి ఎంప్లాయ్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సస్పెన్షన్ చేశారు. బిల్లుల వసూలు, జమ చేయు పరిశీలన విషయంలో అశ్రద్ధ వహించినందుకు గాను రెవిన్యూ అధికారి, ఇన్చార్ మేనేజర్ కు షోకాజ్ మెమో జారీ చేశారు.

## కొత్తగూడెం బస్సు డిపో ఆధ్వర్యంలో ప్రయాణికులకు ప్రత్యేక ఆఫర్

**డిపో మేనేజర్ దేవేంద్ర గౌడ్**



**చంద్రుగొండ, జులై 24 (జనంసాక్షి):**
కొత్తగూడెం డిపో ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ – కొత్తగూడెం డిపోలో ప్రత్యేక ఆఫర్ ను ప్రకటించారు. ఈ స్కీమ్ ప్రకారం,ప్రయాణికుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు గాను కిరాణా సరుకుల మీద డిస్కౌంట్లు, మొబైల్ రీచార్జిలపై తగ్గింపు, మరియు వివిధ బహుమతులు అందజేస్తున్నట్లు డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ చంద్రుగొండ మండల కేంద్రంలో పాంప్లెట్లను ఆవిష్కరించి తెలియ జేశారు. ప్రధానంగా ఈ కార్యక్రమం క్రింద ఏ టికెట్ అయినా కిరాణా షాపులలో 10% తగ్గింపు. 21 టికెట్లు సేకరిస్తే ర్యాంపు ఉత్పత్తులపై ప్రత్యేక గిఫ్ట్.31 టికెట్లు సేకరిస్తే మొబైల్ రీచార్జ్, 41 టికెట్లు సేకరిస్తే బియ్యం మరియు కందిపప్పు ఉచితం.51 టికెట్లు సేకరిస్తే కుక్కర్,ఎలక్ట్రానిక్ వస్తువులు. 61 టికెట్లు సేకరిస్తే బంపర్ గిఫ్ట్ ఇవ్వనున్నారు.ఈ గిఫ్ట్లు ప్రతి నెల 30వ తేదీ లోపు ఇవ్వబడతాయి. ప్రయాణికులు టికెట్లు సేకరించి, వాటిని క్రింది ఫోన్ నంబర్లకు 9959225959, 9010374644, 9006340541 చేసి గిఫ్ట్లను పొందవచ్చు అనిడిపో మేనేజర్ దేవేంద్ర గౌడ్ తెలియ జేశారు. ఈ వినూత్న కార్యక్రమం ప్రయాణి కుల ఆదరణ పొందుతుందని డిపో అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద గురువారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమా సంతోష్,ఐఈసీ శింగిరికొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగుంట్ల విద్యాసాగర్, గుండా శ్రీధర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, జడ్సి మాడుగుల మణికంఠ,



ట్రెజరర్ మైలవరపు సతీష్, శ్రీరంగం రాము, దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, ఇమ్మిడి శ్రీనివాస్, సూరయ్య, దారం వెంకన్న, రజని, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ కోర్సుల ప్రవేశాని కి దరఖాస్తుల స్వీకరణ

## ప్రిన్సిపాల్ ధర్మాచారి



**బూర్గంపహాడ్ జూలై 24 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి, శిక్షణ విభాగం ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, మైనార్టీ ఐ.టి.ఐ. లు, ఆధునిక సాంకేతిక కేంద్రాలలో (%ాూజం%) ఆగష్టు 2025 సంవత్సరానికి గాను ఐ.టి.ఐ. కోర్సులలో రెండవ దఫా ప్రవేశాలు ప్రారంభించబడ్డాయని ప్రభుత్వ ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ప్రవేశాలకు అర్హతలు 10, 8 వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు 2025 ఆగస్టు 1వ తారీకున కు కనీసం 14 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలని, గరిష్ట వయోపరిమితి లేదని ఆయన అన్నారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లను స్కాన్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని, అభ్యర్థులు ఒకే దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏదైనా ఐ.టి.ఐ. /ఏ టి సి కు వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంపికయ్యే అవకాశం ఉందని అన్నారు.

ధరఖాస్తు విధానం:

https://iti.telangana.gov.in

ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఏ నెల 22వ తేదీ నుండి 31వ తేదీ వరకు ధరఖాస్తు ఫీజు రూ. 100- చెల్లించి చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తులో ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలని, దరఖాస్తులో ఇచ్చిన సమాచారం మారితే సీటు రద్దు అయ్యే అవకాశం ఉందని, మొదటి దఫాలో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డబ్బులు చెల్లించ కుండానే ఆప్షన్లను మార్చుకో వచ్చని, మొదటి దఫాలో ధరఖాస్తు చేసుకోని అభ్యర్థులు రెండోవ దఫా లో కొత్తగా దరఖాస్తు చేసుకోగలరని, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం, వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని, ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఎస్ ఎం ఎస్ ద్వారా సమాచారం ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తగిన ధృవపత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# విధులు బహిష్కరించిన జీపీ కంప్యూటర్ ఆపరేటర్లు



**కారేపల్లి, జూలై24(జనంసాక్షి) :** గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల కు వేతనతగ్గింపును నిరసిస్తూ, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ 24,25 తేదిలలో రెండు రోజుల విధుల బహిష్కరణకు పిలుపునిచ్చారు. దానిలో భాగం గురువారం కంప్యూటర్ ఆపరేటర్లు విధులను బహిష్కరించారు. ఈసందర్బంగా ఎంపీడీవోకు కంప్యూటర్ ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు. 10ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, వేతనాలు జనవరి-2025 నుండి రూ. 22750 ఇస్తుండగా దానిని రూ. 19500కు తగ్గించి వేతనాలను బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నారని వినతిలో ఆవేదనవ్యక్తం చేశారు. ఏప్రిల్ మాసం నుండి వేతనాలు ఇవ్వటం లేదని దీంతో తమ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లుకు హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిలో కోరారు. 25వ తేది కూడా విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీహెచ్.ప్రశాంత్, జీ.సురేందర్, కృష్ణ, అనూష తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం..

కోదాడ, జులై 23( జనం సాక్షి): ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని ట్రస్ట్ ఉపాధ్యక్షులు, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని తిరుమల బ్లడ్ బ్యాంకులో కోదాడ రామాలయ ప్రధాన అర్చకులు రామయ్య సతీమణి సువర్చలకు ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమయ్యింది. వెంటనే స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ వారికి సమాచారం ఇవ్వడంతో స్పందించిన ట్రస్ట్ సభ్యుడు పత్తి నరేందర్ రక్తాన్ని అందించి ప్రాణ దాతగా నిలిచాడు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంపటి వెంకటనారాయణ, చారు గండ్ల రాజశేఖర్, వెంపటి ప్రసాద్, గుడు గుంట్ల సాయి, వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అర్చకుడు వలివేటి వీరభద్ర శర్మకు గ్రాట్యుటీ అందజేత



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రాజధానిలో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ వెంకట్రావు చేతుల మీదుగా అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి సూర్యాపేట శ్రీఅన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం రిటైర్డ్ అర్చకులు వలివేటి వీరభద్ర శర్మకు గురువారం గ్రాట్యూటీ 8 లక్షల రూపాయల పత్రాన్ని అందజేశారు.అదే విధంగా రామలింగేశ్వర స్వామి దేవాలయం స్వీపర్ పాపమ్మకు 8 లక్షల గ్రాటివిటీ, అర్చకులు బాలకృష్ణ రామలింగేశ్వర స్వామి టెంపుల్ ఆరోగ్య భీమా కింద 3 లక్షలు, రఘుపతి మెడికల్ కింద 15000, అర్చకులు సుహాస్ ఆశాయి నీలకంఠేశ్వర స్వామి టెంపుల్ నిజామాబాద్ కూతురి మ్యారేజ్ కొరకు రెండు లక్షల రూపాయలు అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి విడుదల చేస్తూ వారికి మంజూరు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, వెల్ఫేర్ బోర్డు సభ్యులు కాండూరి కృష్ణమాచారి, జక్కాపురం నారాయణస్వామి ధూపదీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు పి.శ్రీకాంత్ స్వామి, అర్చక వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర అధికారి అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, డిసి కృష్ణప్రసాద్, వివిధ జిల్లాల అర్చకులు, అర్చక రాష్ట్ర జేఏసీ కన్వీనర్ బద్రి నారాయణచార్యులు, పరాశరం రవీంద్రచార్యులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంలోనే కమిషనర్ వెంకట్రావు ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో అర్చక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి,అర్చక ఇన్సూరెన్స్ హెల్త్ కార్డుల, పెన్షన్ ఏర్పాట్లపై సమీక్ష చేశారు.ఈ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ఏ విధంగా అర్చకులకు, ఉద్యోగులకు,ధూప దీప నైవేద్య అర్చకులకు బెనిఫిట్స్ ఏ విధంగా వస్తాయో,దానికి అనుగుణంగా ఒక ప్రణాళిక రూపొందించి ఇవ్వడం వలన అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి నిధులు కేటాయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.వారం రోజులలో పూర్తిస్థాయి నివేదిక అందించాలని అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావుకు సూచించారు.

# పీఎంశ్రీ నిధులతో గ్రంధాలయాలు అభివృద్ధి చేయాలి

- ❑ మోడల్ స్కూల్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరి
- ❑ కంప్యూటర్ ల్యాబ్ నిర్వాహణపై ప్రశంసలు
- ❑ విద్యార్థులకు పరికరాలు, పుస్తకాలు అందుబాటులో ఉంచాలి - ప్రిన్సిపల్ సెక్రెటరి





**కారేపల్లి, జూలై24(జనంసాక్షి) :** కారేపల్లి మోడల్ స్కూల్ ను రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాన సందర్శించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యాలయంలో తరగతి గదులు, ల్యాబ్‌లు, గ్రంధాలయం, వంటగదులను ఆమె తనిఖీ చేశారు. మోడల్ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ తరగతి గదులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యార్థులతో మాట్లాడారు. కంప్యూటర్ నాలెడ్జిని పరీక్షించారు. ల్యాబ్ నిర్వాహణతీరు పట్ల ప్రసంశలు కురిపించారు. ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ ను అభినందలతో ముంచెత్తారు. మోడల్ స్కూల్‌లో అవసరాలను గుర్తించి వెంటనే వాటిని సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. సైన్స్ ల్యాబ్, గ్రంధాలయను పరిశీలించి వాటి స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. పరికరాలు బయట కనిపించకుండా ఉండటాన్ని గమనించారు. పరికరాలు విద్యార్థులకు కనబడేలా ఉంచాలని సూచించారు. గ్రంధాలయంలో విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంచే మరిన్ని పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడిగే స్థలంలో ఫ్లోరింగ్ టైల్స్ పగిలి ఉండటాన్ని గమనించి వాటిని వెంటనే మరమ్మత్తులుచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ పీఎం శ్రీ మోడల్ స్కూల్ పథకం క్రింద మోడల్ స్కూళ్లలో గ్రంధాలయాలు అభివృద్ది చేయాలన్నారు. రాష్ట్రంలో పీఎంశ్రీ మోడల్ స్కూల్ పథకంలో 116 పాఠశాలలో ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. దీనిలో లైబ్రరీ గ్రాంట్స్‌తో గ్రంధాలయాల అభివృద్ధి, విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు, మ్యాగజైన్లు పిల్లలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట పాఠశాల విద్యాడైరక్టర్ నవీన్‌నికోలస్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, శిక్షణా కలెక్టర్ స్వరూప్‌శర్మ, అడిషనల్ డైరక్టర్ రాజీవ్, సమగ్రశిక్షా జాయింట్ డైరక్టర్లు మదన్‌మోహన్, వెంకటనర్సమ్మ, వరంగల్ ఆర్జేడీ సత్యనారయణరెడ్డి, డీఈవో సామినేని సత్యనారాయణ, తహశీల్ధార్ అనంతరుల రమేష్, ఎంఈవో దుగ్గిరాల జయరాజు, ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, ఆర్ఐ సామినేని నర్సింహరావు, మోడల్ స్కూల్ ఏఎంవో మంజరి, సెక్ట్రోరియల్ అధికారి రామకృష్ణ, ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ ఇలియేట్, కస్తూర్బా ఎస్‌వో జీ.ఝాన్సీసౌజన్య, ఏఈ లు నాగయ్య, రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**బూర్గంపహాడ్ జూలై 24 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా, సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు, సమయ పాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ



కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనిఖీ చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**○ పి.ఆర్.సి ని వెంటనే అమలు చేయాలి ○బదిలీలు,పదోన్నతులు వెంటనే చేపట్టాలి**

**టేకులపల్లి, జూలై 24(జనంసాక్షి):**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి(యూఎస్పిసి)మూడు దశల పోరాట కార్యక్రమాల్లో భాగంగా గురువారం మొదటి దశ కార్యక్రమంలో యూఎస్పిసి టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, ఉపాధ్యాయ,విద్యారంగ పెండింగ్ సమస్యలన్నింటి నీ వెంటనే పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూఎస్పిసి జిల్లా నాయకులు గుగులోత్ హరిలాల్ నాయక్,వి.వరలక్ష్మి, కిషోర్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని,పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే జూలై 2023 నుండి పిఆర్సి ప్రకటించాలని,ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలి,గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పండిట్ పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు



చేయాలని,డీఎస్సీ 2003 ఉపాధ్యాయు లకు పాత పెన్షన్ వర్తింప చేయాలి,జీవో నెంబర్ 25ను సవరించాలి,ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు,40 మంది పిల్లలు దాటితే ఐదు గురు టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలి,పెండింగ్లో ఉన్న ఐదు డిఏ లలో కనీసం రెండు ఇవ్వాలని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలి, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలి,బేసిక్ పే ప్రకటించాలి,మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలి,కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వాలి,తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఆగస్టు 1వ తేదీన భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ ముందు,ఆగస్టు 23న హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.రామరాజు, పి.సమ్మయ్య, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.మాన్సింగ్, డి.హరి కుమార్, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఏ.రామ్మూర్తి, టిపిటిఎఫ్,టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు బి.వెంకటేశ్వర్లు,కె.సుందర్,బి. రామచందర్,బి.వీరన్న,శంకర్ పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం

**ఆర్ఎంపి వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయరాదు**

**బూర్గంపహాడ్ జూలై 24 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆదేశానుసారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీ సాహితి ఆధ్వర్యంలో గురువారం బూర్గంపహాడ్ మండల పరిధిలో ఉన్న ఆర్.ఎం.పి వైద్యులు, ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్స్ కు సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా వారికి పరిమితికి మించి వైద్యం చేయవద్దని, రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచనలు చేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉంటూ సమాచారాన్ని వైద్య ఆరోగ్య శాఖ వారికి తెలియపరుస్తూ మండల అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమములో సబ్ యూనిట్ ఆఫీసర్, జీతు, హెల్త్ సూపర్వైజర్ రమణ మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

చౌటుప్పల్, జూలై 24(జనం సాక్షి ):
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. మోహన్ బాబు,దేవాలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. 100 మొక్కలను నాటి నీళ్లు పోశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలుగా బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య,కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్ చారి, శ్రీమతి సంగం యాదమ్మ మల్లేష్, ఫకీరు గణేష్ రెడ్డి,చేపూరి మహేష్, ఈడుదుల లింగస్వామి, పబ్బు కిరణ్ గౌడ్,అర్చకులు శివప్రసాద్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.



# విఎం బంజర్ లో ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమం

**పెనుబల్లి, జులై 24(జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయంతో పాటు సత్తుపల్లి ఎం ఎల్ ఏ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం పెనుబల్లి మండలం వి ఎంబంజర్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం మూడవరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పథకాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎంఎల్ఏ మట్టా రాగమయి దయానంద్ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించుకునే దిశగా స్థానిక న్యాయకత్వం గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించటం జరిగింది,ఈ కార్యక్రమంలో వి.యం.బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆచంటి శ్రీనివాసరావు,వంగా వెంకటేశ్వరావు, భూక్య ప్రసాద్,భూక్యా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలి

కారేపల్లి, జూలై 24(జనంసాక్షి) :
ఎడతెరిపిలేని వర్షాలతో కారేపల్లి మండలంలో వాగులు, చెరువులు, కుంటలు పొంగుతున్నాయి. వాగులు పొంగి రహదారులపై ప్రవహించే మార్గాలను నిరంతరం పర్యవేక్షించాలని ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ అన్నారు. గురువారం పేరుపల్లి నాగరాజుకట్టు, బుగ్గవాగు లను ఎంపీడీవో పరిశీలించారు. బుగ్గవాగు పక్కనే ఉన్న పేరుపల్లి డబల్ ఇండ్లకాలనీ వాసులతో ఆయన మాట్లాడారు. ఎలాంటి భయాందోళనకు గురికావద్దనే బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. వర్షాల ప్రభావాన్ని బట్టి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందనితెలిపారు. తొడితలగూడెం పెద్దచెరువు అలుగు పొంగి ప్రవహిస్తుండటంతో దానిపై నుండి రాక పోకలకు అధికారులు అంక్షలు పెట్టారు.



# అన్నా అంటే నేనున్నా అంటూ భరోసానిచ్చే మన రామన్న

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



చంద్రుగొండ మండల కేంద్రంలో



పాలేరు మండల కేంద్రంలో



పెనుబల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో









భువనగిరి పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలలో పాల్గొన్న భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి



కల్లూరులో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు





చౌటుప్పల్ కేంద్రంలో మండల భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుక కేంద్రాలలో



పి.ఏ.పల్లి,గుడిపల్లి మండల కేంద్రాలలో



రామన్నపేట మండల కేంద్రంలో





గుర్రంపోడు మండలంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



మునగాలలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో





చందంపేట మండల లో



మర్రిగూడ మండలం కేంద్రంలో చౌరస్తాలో బిఆర్ఎస్ మర్రిగూడ మండలం పార్టీ ఆధ్వర్యంలో



బూర్గంపహాడ్ మండలంలో



### ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో

# అన్నప్రసాద వితరణ

**భువనగిరి టౌన్, జులై 24(జనంసాక్షి):**
భువనగిరి పట్టణం ఆర్య వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద పంపిణీ వితరణ దాత ఎల్వి సేన చైర్మన్ ఎల్వి కుమార్ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం భువనగిరి పట్టణ ఐవిఎఫ్ వ్యవస్థాపక సభ్యుడు కుకుటపు చంద్రశేఖర ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యుత్ శాఖ డీఈ వెంకటేశ్వర్లు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్తా వెంకటేష్ దంపతులు తెలంగాణ రాష్ట్ర ఐవిఎఫ్ ధార్మిక పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టణ అధ్యక్ష,కార్యదర్శి,కార్యవర్గ,సభ్యులు మహిళా విభాగం పట్టణ అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### పాఠశాలలు, ఉపాధ్యాయుల

# సమస్యలను పరిష్కరించాలి

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ..**



**సంస్థాన్ నారాయణపురం జులై 24 (జనంసాక్షి):**
మండలంలో పాఠశాల,ఉపాధ్యాయులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అద్వర్యంలో మండల తహాశీల్దార్ ద్వారా మన ముఖ్య మంత్రి మెమోరాండం అందచేయడంలో భాగంగా, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నారాయణపూర్ మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్ మమత కి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఎస్సీ , ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు, టిఎస్ యూటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మునగాల కృష్ణారెడ్డీ, మాట్లాడుతూ పాఠశాలలు,ఉపాధ్యాయుల ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.వంశీకృష్ణ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు టీ. పవన్ కుమార్, టిఎస్ యూటిఎఫ్ సీనియర్ నాయకులు సిహెచ్. బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ముందు వడ్డీ వ్యాపారుల దందా





**చందంపేట జూలై 24 జనంసాక్షి:**
చందంపేట మండలంలోని యూనియన్ బ్యాంకు దగ్గర వడ్డీ వ్యాపారుల ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారు. మండలంలో దాదాపు 28 గ్రామపంచాయతీ ఉండగా అందులో కొన్ని గ్రామపంచాయతీలకు మాత్రమే యూనియన్ బ్యాంకు సర్వీస్ ను ఇస్తుంది అందులో దాదాపు 6 వేల మంది రైతులు వ్యవసాయ రుణం తీసుకుని ఉన్నారు ఈ రైతులు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయాలంటే అసలు మరియు వడ్డీతో సహా బ్యాంకు వారికి కట్టాల్సి ఉంటుంది. ఇదే అదునుగా చేసుకొని వడ్డీ వ్యాపారం చేసే దళారులు రైతులను నమ్మించి లక్షకు రెండు నుంచి మూడు వేల వరకు తీసుకుంటున్నారు. గతంలో ఇదే బ్యాంక్ ఆంధ్ర బ్యాంకుగా ఉన్నప్పుడు వడ్డీ మాత్రమే చెల్లిస్తూ ఉండేది రైతులు కానీ అది యూనియన్ బ్యాంక్ గా మారిన తర్వాత వడ్డీ వ్యాపారం చేసే దళరులు రైతులకు శాపంగామారారు . ఇక్కడి బ్యాంక్ అధికారులు కానీ బ్యాంకు సంబంధించిన పర్యవేక్షణ అధికారులు కానీ రైతులకు అవగాహన కల్పించడంలో విఫలం అయ్యారు.క్రాప్ లోన్ రెన్యువల్ చేయాలంటే రైతులు రెండు విధాలుగా వడ్డీ కట్టి మోసపోతున్నారు . ఇప్పటికైనా ఈ వడ్డీ వ్యాపారులు చేస్తున్న దళారులను అరికట్టాలని మండల రైతులు కోరుతున్నారు.

**వడ్డీ వ్యాపారం చేసే దళారులను సంప్రదించొద్దు**

**యూనియన్ బ్యాంక్ మేనేజర్**

వడ్డీ వ్యాపారం చేసే దళారుల చేతుల్లో చిక్కి మోసపోవద్దని మేము చాలా మంది రైతులకు చెప్తున్నా. క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకోవాలంటే రైతులు నేరుగా బ్యాంక్ అధికారులను సంప్రదించాలని సూచించామన్నారు అదేవిధంగా సంవత్సరంలోపు వ్యవసాయ రుణం తీసుకొని ఉన్న రైతులు వడ్డీ చెల్లించాలంటే రైతు లోన్ తీసుకున్న మొత్తం డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు వడ్డీ చెల్లిస్తే సరిపోతుంది. కానీ ఆ రైతుకి మేము ఇచ్చిన రుణం కంటే ఎక్కువ కావాలనుకున్నప్పుడు మాత్రమే తీసుకున్న రుణం మరియు వడ్డీతో సహా మా బ్యాంకులో చెల్లించాలని అప్పుడు రైతులకు మేము కొంత డబ్బులు పెంచి ఇచ్చే వెసులుబాటు రైతులకు కల్పిస్తాం. రైతులు దళారులను నమ్మి వారి దగ్గర డబ్బులు తీసుకొని మా బ్యాంకులో చెల్లించొద్దు అని అలా చేస్తే వారి పై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని చందంపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ పేర్కొంటున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**కల్లూరు జులై 24 (జనంసాక్షి)**
విద్యా ఉపాధ్యాయ రంగంలో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కల్లూరు మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ పులి సాంబశివుడు కి వినతి పత్రం అందజేశారు. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని ,60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమేఉపసంహరించుకోవాలని, సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, గురుకుల పాఠశాల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించివిద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్చాలని, ఉపాధ్యాయుల అన్ని క్యాడర్ల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని, జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్కి అందజేసి ప్రభుత్వానికి నివేదిక పంపాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ పి సి యూఎస్ పి సి నాయకులు రాయల నాగేశ్వరరావు, కె.విజయకుమార్, ఎం.వెంకటేశ్వరరావు, పి.రాము, బి. సోమ్లా నాయక్, వి.శ్రీనివాస్, జి.సుధీర్, బి.కృష్ణ నాయక్, ఏ.చక్రవర్తి, ఏ రాజు, బి.బీమా, యస్.లక్ష్మీనారాయణ, పి.పరమేశ్వరరావు, జి వెంకటయ్య, పి శ్రీనివాస్ రెడ్డి, ఎం.వేలాద్రి, ఐ.రవీంద్ర, జి.సుజాత, టి.కృష్ణవేణి, బి.కృష్ణవేణి, ఎస్.నిర్మల, యస్.డి.జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# మాచారం గ్రామంలో గృహాల మధ్య నిలుస్తున్న వర్షపు నీరు

**వ్యాధుల బారిన పడుతున్నామని గ్రామ ప్రజల ఆవేదన**

**పట్టించుకోని స్థానిక అధికారులు**

**డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నపం**

**పెన్ పహాడ్ జులై 24 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని మాచారం గ్రామ ఎస్సీ కాలనీ విద్యానగర్ లో నివసిస్తున్న గ్రామానికి చెందిన బొక్క ఏలియరాజ్, ఇంటికాల గోపయ్య, ఇంటికాల సురేందర్,మందుల రమేష్, చిత్రం శ్రీకాంత్,ఇంటికాల పుల్లమ్మ గృహాల వద్ద కొద్దిపాటి వర్షానికే గృహాల మధ్యన వర్షం నీరు నిలిచిపోతున్నాయని దీంతో స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు వీధులలో, లోతట్టు ప్రాంతాలుగా ఉండడంతో చుట్టుపక్కల వర్షం నీరంతా ఇక్కడ చేరి బురదమయంగా మారుతున్నదని,ఆ నీటి నుంచే నడవాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిసి మూడు రోజులైనా నీటి నిల్వ అలాగే ఉండి దోమల స్వైర విహారంతో పలువురు అనారోగ్యం బారిన పడుతున్నట్లు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చిన్న పిల్లలు పలు రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. అధికారులు,సిబ్బంది పారిశు ధ్యాన్ని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



అలాగే వర్షం నీటితో మురుగునీరు బయటకు తరలించేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ప్రస్తుతం పాలకూలైన సర్పంచ్ లు లేకపోవడంతో గ్రామ స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. స్థానిక ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీరు నిల్వ లేకుండా చూడాలని, వర్షాకాలానికి అనుగుణంగా సర్వేలు చేపట్టి డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# యువతకు మార్గనిర్దేశకులు మాజీ మంత్రి కేటీఆర్

## మంజులమదన్‌లాల్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కారేపల్లి, జూలై24(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర యువతకు మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గనిర్దేశకులు అని బీఆర్ఎస్ వైరా నియోజవర్గ ఇంచార్జీ వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల అన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకను గురువారం దివంగత మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ స్వగృహలో బానోత్ మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణిచేశారు. ఈసందర్బంగా బానోత్ మంజులమదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నింపారని, తెలంగాణ ఐటీ అభివృద్ధి ఎనలేని కృషి చేసి ఐటీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని ప్రశంసించారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగనుందన్నారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణతల్లివిగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకను జరిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్ నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ ఎంపీటీసీ జడల వసంత, తెలంగాణ ఉద్యమ నాయకుడు జడలు వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, మైనారిటీ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్, బీసీ సెల్ నాయకులు పేర్ని వెంకటేశ్వర్లు, నాయకులు డొంకెన రవీందర్ గౌడ్, మణికొండ నాగేశ్వరావు, మాజీ సర్పంచ్‌లు అజ్మీర నాగేశ్వరరావు, జర్పుల హచ్చు నాయక్, బానోత్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : టీఎస్ యుటిఎఫ్

కొండమల్లేపల్లి, జులై 24 (జనంసాక్షి): రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ యూఎస్ పిసి, టిఎస్ యూటీఎఫ్ ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కొండమల్లేపల్లి తహసీల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉన్నత అధికారులకు ప్రాతినిధ్యాలు సమర్పించినప్పటికీ స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఉపాధ్యాయుల్లో అశాంతి అసంతృప్తి తీవ్రమవుతున్నాయని ఈ నేపథ్యంలో పాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దశలవారీ పోరాటం చేయడానికి నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో తొలి కార్యాచరణలో భాగంగా మండల తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇస్తున్నామన్నారు. సత్వరమే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాస చారి, జిల్లా ఆడిట్ సభ్యులు భానుప్రకాష్, మండల అధ్యక్షుడు సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి. చినముత్యాలు, గౌరవాధ్యక్షులు శ్రీదేవి, శోభారాణి, సయ్యద్ నజీరుద్దీన్, టీఎస్ యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శాలివాహనుల శ్రావణమాస

# బోనాల జాతర పండుగ

**మునుగోడు జూలై 24(జనంసాక్షి):** శాలి వాహనుల (కుమ్మరులు) శ్రావణమాసం తొలి బోనాల జాతర పండుగను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 27న ధర్వేశిపురం లో జరిగే పండుగను బోనాల జాతర చైర్మన్ ఏడుకొండల వెంకటేశం పిలుపునిచ్చారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో కుమ్మరి శాలివాన సంఘం నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకటేశం హాజరై తొలి బోనాల జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరుల శ్రావణమాస తొలి బోనాల పండుగ జాతరను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మరులు అధిక సంఖ్యలో హాజరై తొలి బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సత్తయ్య,మునుగోడు కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షుడు దొమ్మాటి నరసింహ,యాస రాని శ్రీను,యాసరాని సత్యనారాయణ,దొమ్మాటి లింగస్వామి,దొమ్మాటి నగేష్,దొమ్మాటి రాజు,ఖమ్మంపాటి అంజయ్య,ఏరుకొండ అంజయ్య,ఏరుకొండ స్వామి,కట్కూరి లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో శంకుస్థాపన చేసి వదిలేసిన రోడ్లను వెంటనే ప్రారంభించాలి

## సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జూలై 24 (జనంసాక్షి):** మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కోసం శంకుస్థాపన చేసి వదిలేసిన పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోటా రామచంద్ర రెడ్డి అన్నారు. గురువారం రోజున కనుముక్కుల గ్రామంలో జరిగిన గ్రామశాఖ సమావేశానికి హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రధాన సమస్యలు అయినటువంటి రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలని మండల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో పాదయాత్ర చేశామని, పత్రిక ప్రకటన చేయగానే వెంటనే హడావిడిగా మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల పేరుతో శంకుస్థాపన చేసి వదిలేసారని ఇప్పటికీ అవి పనులు ప్రారంభించలేదని అన్నారు. ఇప్పటికే అనేక గ్రామాలలో రోడ్ల సమస్యలు ప్రధానంగా ఉన్న పట్టించుకోవడంలేదని గ్రామలలో సమస్యలను తక్షణమే పరిష్కరించలని పోచంపల్లి నుండి బీబీనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం కోసం బడ్జెట్ కేటాయించి పనులు పూర్తి చెయ్యలేదని, అప్పట్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని అనేక మాటలు చెప్పి అధికారంలోకి రాగానే తక్షణమే బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని చెప్పి సంవత్సరం పూర్తయినా కూడా నేటి వరకు బ్రిడ్జి పనులు పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనేమూసి వాగులపైన అసంపూర్తిగా నిర్మాణమైన బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెలకంటీ జంగయ్య, బోయపల్లి పుష్పలత, నాయకులు జంగారెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఎండీ ఫెరోజ్ ఉద్దీన్ ఖురేషి మృతి బాధాకరం

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సంస్థాన్ నారాయణపురం. జులై 24 (జనంసాక్షి):** నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఫెర్టిలైజర్ షాప్ నిర్వాహకులు ఎండి ఫిరోజ్ ఉద్దీన్ ఖురేషి, తెల్లవారుజామున గుండెపోటు తో మృతి చెందారు. వారి మృతదేహానికి నివాళులర్పించిన యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండీ రహీం షరీఫ్,మాజీ వార్డ్ నెంబర్ ఉప్పరగోని యాదయ్య,రాచకొండ రమేష్ బాబు,చిలువేరు పాల అంజయ్య,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,ఎండీ హర్షద్, ఎండీ హమీద్,ఎండీ గానీ భాయ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామన్నపేట, జూలై 24 (జనంసాక్షి):** మండల పరిధిలోని లక్ష్మాపురం 33/11%ెజ% సబ్ స్టేషన్ లో అదనపు 33%ెజ% ఫీడర్ ఏర్పాటు కోసం లైన్ స్టిన్నింగ్ పనులకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లక్ష్మాపురం సబ్ స్టేషన్ పరిధిలోగల వ్యవసాయ ఫీడర్లు...

11 kv లక్ష్మాపురం ఫీడర్,..

11kv నిదానపల్లి ఫీడర్,..

11kv తుమ్మలగూడం ఫీడర్

మరియు

11kv ఇండస్ట్రియల్ (మైనింగ్) ఫీడర్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని రామన్నపేట విద్యుత్ శాఖ ఏఈ ఎం. కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మహర్షి డిగ్రీ కళాశాలలో ఆషాడం గోరింటాకు వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో గురువారం ఆషాడ మాసపు చివరి రోజు సందర్భంగా గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేతులకు గోరింటాకు పెట్టుకుని విద్యార్థినిలు, మహిళా అధ్యాపకులు, సిబ్బంది సందడి చేశారు. ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ ఆషాడం నెలలో గోరింటాకు పెట్టుకోవడం అనేది మన ఆచారమని అన్నారు. పురాణాల్లోనూ గోరింటాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, ఆషాఢమాస ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో తమ కళాశాలలో ఆషాడ మాసం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గోరింటాకు ఒక అలంకరణ మాత్రమే కాకుండా ఆరోగ్యపరమైన కారణాల వల్ల కూడా పెట్టుకుంటారని చెప్పారు. తమ కళాశాలలో అన్ని ప్రత్యేక వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోంది

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప



**చౌటుప్పల్, జూలై 24(జనం సాక్షి ):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు అసలు బీసీల కోసం కాదు, ముస్లిం మైనార్టీలకు లబ్ధి కలిగించే విధంగా తయారుచేసిన ముస్లిం రిజర్వేషన్ బిల్లు మాత్రమేనని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని హోటల్ హైవే 9 లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంగప్పతో పాటు నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగప్ప మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో కామారెడ్డి కేంద్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాట తప్పిందని, ముస్లింలను 10 శాతం కలిపి బీసీ రిజర్వేషన్ బిల్లుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. రాజ్యాంగంలోని సెక్షన్ 285 ప్రకారం మతపరమైన రిజర్వేషన్లు చట్టబద్ధంగా నిలబడవని తెలిపారు. బీసీల హక్కుల కోసం బీజేపీ అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ఇప్పటివరకు కేంద్ర మంత్రులుగా 27 మంది బీసీలను నియమించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదని తెలిపారు. బీసీల కోసం మూడు దఫాలు మోదీని ప్రధానిగా చేసిన బీజేపీ పార్టీయే నిజమైన బీసీల నాయకత్వాన్ని కాపాడుతుందని తెలిపారు. దమ్ముంటే తెలంగాణలో బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వాలని సంగప్ప సవాల్ చేశారు. గతంలో జీహెచ్ఎంసి ఎన్నికల్లో బీసీల పేరుతో ఎంఐఎం అభ్యర్థులకు కార్పొరేటర్ సీట్లను అప్పటి సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేటాయించారన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, రమణగోని దీపిక, కట్ట కృష్ణ, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, మన్నే ప్రతాప్ రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, చినుకుని మల్లేశం, శాగ చంద్రశేఖర్ రెడ్డి, కడారి ఐలయ్య, ఉప్మాగుల నాగరాజు, పబ్బు వంశీ, పిల్ల బుచ్చయ్య, ఊదరి రంగయ్య, పాలెం అశోక్, కానుగు కొండల్, బుద్ద సురేష్, పబ్బతి శేఖర్, పర్నే శ్రీనివాస్ రెడ్డి, పర్నే అంజిరెడ్డి, తూర్పునూరి నరసింహ, ఎర్రగోని మల్లేశం, బంగారు రమేష్, పర్నే శేఖర్ రెడ్డి, గోపన్న గోని లింగస్వామి, వరగంటి భాను ప్రకాష్, 29 మంది బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన కాషాయం జెండా

# ఎగరవేయాలి

**భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్**

**మునుగోడు జూలై 24 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో సంస్థాగత మండల స్థాయి కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థాగత ఎన్నికల మండల కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలంతా బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. గత 11 సంవత్సరాల నుంచి దేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు వెళ్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్,బొబ్బిలి యాదయ్య,కర్నాటి లింగయ్య,మండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్,పందుల యాదయ్య,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రైతులకు ఉచితంగా బత్తాయి మొక్కల పంపిణీ

**ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ రాజ గౌడ్**

**కొండమల్లేపల్లి, జులై 24 (జనంసాక్షి):** పంటల సాగులో రైతుల పందా మారుతోందని అధిక దిగుబడులను ఇచ్చే పండ్ల మొక్కలను ఎంపిక చేసుకుంటున్నారని చాలామంది రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉండే వాణిజ్య పంటల వైపు దృష్టి సారిస్తున్నారని ప్రభుత్వం సైతం రైతులకు ప్రోత్సహిస్తోందని శాస్త్రవేత్తలతో పరిశోధనలు చేయించి వాటి సత్ఫలితాలను రైతులకు అందించే సంకల్పంతో ముందుకు సాగుతోందని రైతులు పండ్ల మొక్కలు పెంచుకొని ఆదాయం పొందడంతో పాటుగా పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో రైతులకు పండ్ల మొక్కలు ఉచితంగా అందిస్తున్నామని ఉద్యాన పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ రాజ గౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఉద్యాన పరిశోధన స్థానం నందు షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక పథకంలో భాగంగా ఎస్సీ సామాజిక రైతు సోదరులకు రెండు లక్షల 50 వేల రూపాయల విలువగల బత్తాయి మొక్కలు పంపిణీ చేశారు. ఒక్కొక్క ఎస్సీ రైతుకు 25 బత్తాయి మొక్కల పంపిణీ తో పాటు కిచెన్ గార్డెన్ కిట్స్, పెరమోన్ (లింగాకర్షక బుట్టలు) ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ క్లస్టర్ ఉద్యాన అధికారి రవి నాయక్, ఖైరత్ అలీ, సౌమ్య, మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి

# సహకరించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):సూర్యాపేట పట్టణంలోని 44వ వార్డులో గురువారం మున్సిపాలిటీ ఆద్వర్యంలో 100 రోజుల పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సూర్యాపేట అవగాహన కార్యక్రమం, వనమహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.తడి చెత్త, పొడి చెత్తలను వేరుచేసి ఇంటివద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని అన్నారు.వార్డు నుండి ఇంటి పన్నులు 100శాతం వసూలు అవుతున్నాయని అన్నారు. వార్డులో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల పనితీరు బాగుందని, గత ఐదేళ్ల నుండి సహకరిస్తున్న సిబ్బంది కి అభినందనలు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని వృధా చేయవద్ద ని అన్నారు. పొదుపు సంఘాలలో రుణాలు తీసుకుని వ్యాపారాలు చేస్తున్న వారు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డులో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్డీఈ సత్యారావు,ఈఈ కిరణ్, సానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఆర్ఐలు గౌసుద్దిన్, ఇండ్ల మనోజ్, యాదగిరి, మెప్మా టిఎంసి శ్వేత, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ శివప్రసాద్,సయ్యద్ సమ్మి, హరితహరం సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి టివిటి ఫౌండేషన్ చేయూత

**రూ. 5 వేలు నగదు ఆర్థిక సహాయం**



**వేములపల్లి 24 జూలై(జనం సాక్షి):** ఆపదలో ఉన్న ఆమనగల్లు గ్రామంలోని ప్రతి ఒక్కరికి అప్పన్నహస్తం అందిస్తున్న టివిటి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తిపాటి స్వరాజ్య లక్ష్మి, మేక మాణిక్యం , పెరుమాళ్ళజోజి, లుఅన్నారు .ఇటువలఅనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందిన వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన దుగ్గె థామస్ కుటుంబసభ్యులను టీవీటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్ళ వెంకటేశ్వర్లు అశోక కుమారి చరవాణి లో పరామర్శించారు. అనంతరంమృతునికుటుంబానికి రూ.5000 నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమం లో టీవీటీ ఫౌండేషన్ సభ్యులు పెరుమాళ్ళ రమేష్ అవిరెండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై బి. ప్రవీణ్ కుమార్**

**మునగాల, జూలై 24(జనంసాక్షి):** మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్త వహించాలని ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయి రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే వెంటనే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని




దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు.


### పెట్రోల్ బంక్‌ల్లో ఎక్కడ కూడా

# నో స్టాక్ బోర్డు పెట్టాకూడదు

### వ్యవసాయ పనులు సాగుతున్నాయి : వినియోగదారుడే వివిపి

**త్రాగునీరు,గాలి,మరుగుదొడ్లు ఎల్లవేళలా వినియోగదారునికి అందుబాటులో ఉంచాలి..**

**పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్**



**మఠ్రిగూడ, జూలై 24 (జనంసాక్షి)**
పెట్రోల్ బంకులలో వినియోగదారులకు ఆదరణ పొందేలా నిర్వహించాలని వినియోగదారుల వ్యవహారాలు,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకు ల్లో మరుగు దొడ్ల నిర్వహణ అపరిశుభ్రంగా ఉంటుందని, తాళం వేసి ఉంటుందని,రిపేర్ లో ఉంది అని ఇలా కారణాలు చెప్తూ..టాయిలెట్స్ ను సరిగా మెయింటైన్ చేయడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పెట్రోల్ బంకు లో గనక మరుగు దొడ్ల నిర్వహణ సరిగా లేకపోతే చమురు సంస్థలు జరిమాన విధించే అవకాశం ఉందని రఘునందన్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నో స్టాక్ బోర్డు పెట్టవద్దని పెట్రోల్ బంకు యాజమాన్యాలకు రఘునందన్ సూచించారు. నిల్వలు ఐపోక ముందే స్టాక్ తెప్పించాలన్నారు.వాహనాల్లో గాలి నింపే యంత్రం పని తీరు సవ్యంగా ఉండేలా చూడాలని సూచించారు.మిషన్ రిపేర్ లో ఉంది అని సాకు లు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయడం భావ్యం కాదని రఘునందన్ స్పష్టం చేశారు.పెట్రోల్ బంక్ లు ఉపాధి అవకాశం గా భావించి సేవా భావం తో నిర్వహించాలని సూచించారు.ప్రతి పెట్రోల్ బంక్ లో వినియోగదారుల హక్కులు సూచించే వివరాలు ప్రదర్శించాలని రఘునందన్ సూచించారు. వర్షా కాలం లో అప్రమత్తంగా ఉంటే పెట్రోల్ లో నీళ్లు కలిశాయి అనే ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త లు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ వివరించారు. ఏ వ్యాపారం ఐనా వినియోగదారుల ఆదరణ పై నే ఆధారపడి ఉంటుంది తప్ప, వినియోగదారుడు వ్యాపారం పై ఆధార పడి ఉండరు అని ప్రతి వ్యాపార సంస్థ,ప్రతి పెట్రోల్ బంక్ వారు గ్రహించి సేవ లు అందించాలని రఘునందన్ స్పష్టం చేశారు. కొన్ని మార్లు చిన్న చిన్న విషయాలు కూడా పెద్ద సమస్యలు గా మారి కేసు నమోదు చేసే వరకు దారి తీసే అవకాశం ఉంటుందని కావున పెట్రోల్ బంక్ యజమాన్యాలు ఆయా పెట్రోల్ బంక్‌లను ఎంత జాగ్రత్త గా కనిపెట్టుకుని ఉంటే.. అంత గా సమస్యలు,ఫిర్యాదు లకు ఆస్కారం ఉండదు అని హితవు చెప్పారు.ప్రతి పెట్రోల్ బంక్ లో నాణ్యత ను పరీక్షించే బ్లాటింగ్ పేపర్ ను అందుబాటులో ఉంచాలని రఘునందన్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమర్యాదగా..అనుచితంగా కటువుగా,కర్కశంగా మాట్లాడటం చేయకూడదని మాచన రఘునందన్ హెచ్చరించారు.ముఖ్యంగా వ్యవసాయ పనులు కొనసాగుతున్న ఈ సమయం లో పెట్రోల్ బంక్ ల్లో ఎక్కడ కూడా నో స్టాక్ బోర్డు పెట్టే పరిస్థితి తలెత్తకుండా, నిల్వలు ఎప్పుడూ ఉండేలా జగత్త లు తీసుకోవాలని రఘునందన్ స్పష్టం చేశారు.



### వలిగొండ నుండి చౌటుప్పల్ బస్సు సేవలను

# పునరుద్ధరించాలి

**చౌటుప్పల్, జూలై 24( జనం సాక్షి):**
వలిగొండ నుండి చౌటుప్పల్ వరకు విద్యార్థుల ప్రయాణానికి బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ ఎంజీఎం ఎక్స్ రోడ్ వద్ద ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా బస్సులను నడిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు పథకాన్ని ఎస్ఎఫ్ఐ హృదయపూర్వకంగా స్వాగతిస్తుస్తుందన్నారు. పథకం ప్రయోజనాలు విద్యార్థులకు చేరాలంటే సమయానికి బస్సులు నడవాలన్నారు. చౌటుప్పల్‌కు రావలసిన బస్సులు ఇప్పుడు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, డివైఎఫ్ఐ నాయకులు వంశీ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కందటి ఓం సుందర్ రెడ్డి, ఇట్టబోయిన శివ, కొండే నవీన్, గొర్రె ప్రవీణ్ రెడ్డి, గంగాదేవి శేఖర్, కొండే మణికంత, బోరం శ్రీనివాస్ రెడ్డి, గుత్తా మనోహర్ రెడ్డి, చీమకల్ల రాజు, గంగాదేవి నరసింహ, మంద లింగారెడ్డి, కొండే మణిశంకర్, పులిపి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయల పునరుద్ధరణకు

# 2.88 కోట్ల నిధులు మంజూరు

**కోదాడ, జూలై 24( జనంసాక్షి):**
కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల పరిధిలో వివిధ గ్రామాలలో ప్రాచీన హిందూ దేవాలయాల పునరుద్ధరణ మరియు మరమ్మతుల కొరకు ప్రభుత్వం 2 కోట్ల 88 లక్షలు నిధులు విడుదల చేసింది. రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిపాదనలతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అదే మాదిరిగా కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి సిఫార్సులకు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం సీజేఎఫ్ నిధులనుండి విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.హుజూర్ నగర్ నియోజక వర్గ పరిధిలోని లింగగిరి గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయం కు 48 లక్షల 50 వేల రూపాయలు , కరక్కాయలగూడెం సీతారామ చంద్రస్వామి దేవాలయంకు 50 లక్షలు, గుడుగుంట్ల పాలెం సీతారమచంద్రస్వామీ ఆలయంతో పాటు పార్వతి రామ లింగేస్వర ఆలయంకు 50 లక్షలు మంజూరు అయ్యాయి.కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండల కేంద్రంలో సీతారామ చంద్రస్వామి దేవాలయంకు 25 లక్షలు, తిమ్మారెడ్డి గూడెం సీతా రామాంజనేయ స్వామి దేవాలయంకు 25 లక్షలు,ముకుందాపురం పార్వతి సమేత రామలింగేశ్వర ఆలయంకు 25 లక్షలు, గణపవరంవర రంగనాయక స్వామి దేవాలయంకు15 లక్షలు, తమ్మరబండ పాలెం బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు 25 లక్షలు,నడిగూడెం మండలం కరివిరాల చెన్నకేశవస్వామి దేవాలయంకు 25 లక్షల చొప్పున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయించారు. , ఈ రెండు నియోజకవర్గాల పరిధిలోని పలు దేవాలయల పునరుద్ధరణ తో పాటు మరమ్మతులకు గాను ఏకకాలంలో 2.88 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినందుకు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ,కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



### నియోజకవర్గం సాధించేవరకు

# ఐక్యంగా పోరాడుదాం

**రామన్నపేట, జూలై 24 (జనంసాక్షి):**
రామన్నపేట నియోజకవర్గం సాధించేవరకు ఐక్యంగా పోరాడుదాం అని నియోజకవర్గ సాధన కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలో నియోజకవర్గ సాధన కమిటీ నాయకులు షాప్ టు షాప్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు రెబ్బస్ రాములు ,ప్రధాన కార్యదర్శి బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మన రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని రకాల అవకాశాలు,అర్హతలు ఉన్నాయని పాత నియోజకవర్గమైనందున పునర్విభజనలో భాగంగా రామన్నపేట కే ఇచ్చే అవకాశం ఉన్నందున సమిష్టిగా కదిలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి మన రామన్నపేట ను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, వర్కాల గోపాల్, పరిటాల రవి, ప్రచార కార్యదర్శి జెట్టి శివప్రసాద్, ఉపాధ్యక్షులు బందెల అశోక్, ఎం.డి ఫజల్, గంగాపురం యాదయ్య ,గడ్డం యాదగిరి, ఎర్ర బిక్షపతి, బాలగోని నరసింహ,నర్సింహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

### పశు సంవర్ధక శాఖ సిబ్బంది

# అందుబాటులో ఉండాలి

**జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. జి.వి.రమేష్**



**జనం సాక్షి, 22 జూలై,(మాడ్గులపల్లి):**
పశుసంవర్ధక శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. జి.వి.రమేష్ అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని పశు వైద్యాశాలనుఅయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్బంగా పశు వైద్య కేంద్రంలోని రిజిస్టర్ లను తనిఖీ చేసి, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువైద్య సిబ్బంది రైతులకు అందు బాటులో ఉండి మెరుగైన వైద్య సేవలనుఅందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారి డా. రుద్రాక్ష వినయ్ కుమార్,సిబ్బంది జెవిఓ శ్రీలత , అటెండర్ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి

– యు.ఎస్.పి.సి. భాగస్వామ్య సంఘాల డిమాండ్

మునగాల, జూలై 24(జనంసాక్షి): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో మొదటి దశగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యు.ఎస్.పి.సి. భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాల(యు.టి.ఎఫ్, టి.పి.టి.ఎఫ్) ఆధ్వర్యంలో మునగాల తహసిల్దార్ బి. రామకృష్ణారెడ్డికి గురువారం అందజేశారు. అందులో ప్రధానంగా జీవో నెంబర్ 25ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండే విధంగా సవరించాలన్నారు.అంతేగాకుండా అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని, సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓ.పి.ఎస్ ను పునరుద్ధరించాలన్నారు. పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎఫ్ స్టేట్ కౌన్సిలర్ సి.హెచ్ బిక్షం, యు.టి.ఎఫ్ మునగాల మండల అధ్యక్షులు వై.విక్రమ్ రెడ్డి, టి.ప్రవీణ్, టి. నాగ బ్రహ్మాచారి, వి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ సాగు పద్ధతిలో అధిక దిగుబడి

## ఏవో అనిల్ కుమార్

**పెన్ పహాడ్ జులై 24 (జనం సాక్షి) :**
డ్రమ్ సీడర్ సాగు పద్ధతిలో వరి నాట్లు చెయ్యడం ద్వారా తక్కువ ఖర్చుతో పాటు అధిక దిగుబడి సాధించి కూలీల కొరతను అధిగమించవచ్చని మండల వ్యవ సాయ అధికారి బి. అనిల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో గురువారం క్షేత్రస్థాయిలో డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగుచేసిన రైతుల పంట పొలాలను ఆయన సందర్శించి కలుపు నివారణకు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలుపుమందు వాడాలని,15 రోజుల వరకు నత్రజని వాడకూడదని, డ్రమ్ములో ఒక బస్తా డిఏపి మాత్రమే వేసుకోవాలని, యూరియా తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

